# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం

09.02.2026


# స్వచ్ఛ మియాపూర్ డివిజన్ దిశగా తొలి అడుగు ప్రగతి ఎంక్లేవ్‌లో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుంచి, మియాపూర్ లో కొత్తగా ఏర్పడిన 240వ డివిజన్, ప్రగతి ఎంక్లేవ్ కాలనీలో అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం కాలనీ మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, రోడ్లపై చెత్త వేయకుండా చెత్తరహిత, శుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం, అలాగే ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేర్పాటు పై అవగాహన కల్పించడం గా ఉంది. స్వచ్ఛ మియాపూర్ డివిజన్ సాధనకు ఇది మొదటి అడుగు, ప్రగతి ఎంక్లేవ్ నుంచే ఈ ఉద్యమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ప్రగతి ఎంక్లేవ్ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ఈ తరహా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఒక్కొక్క కాలనీలో నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే శాశ్వత మార్పు సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, పురుషులు స్వచ్ఛందంగా పాల్గొని శ్రమదానం చేయడం విశేషం. పరిశుభ్రమైన మియాపూర్ డివిజన్ లక్ష్యంతో టీం సభ్యులు చురుకుగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు టీం సభ్యులు, అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




# యువత శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడతాయి

## – బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు నూతన అకాడమీని బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు ఏం. డి. ఫిరోజ్ గారిని అభినందిస్తూ, యువత శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ అకాడమీ ద్వారా పిల్లలు, యువతకు కుంగ్ ఫు వంటి సంప్రదాయ యుద్ధకళల్లో శిక్షణ అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేటి సమాజంలో స్వీయ రక్షణ చాలా అవసరమైందని, ముఖ్యంగా బాలికలు, మహిళలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యంగా ముందుకు సాగగలరని అన్నారు. ఇలాంటి అకాడమీలు యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పష్టం చేశారు.




ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు,రాఘవేంద్రరావు, సుజాత,బొర్రా దేవి చందు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి,యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సలీం, సీనియర్ నాయకులు బొబ్బా శ్రీనివాస్, సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, జశ్వంత్, స్వామి, ప్రదీప్, వైయస్సార్, నరసింహా రాజు, ప్రసాద్, మెహబూబ్, ఆనంద్ రెడ్డి, మహిళా నాయకులు లలిత, కృష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ బాలాంజనేయ స్వామి నూతన కమిటీ ఎన్నిక

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

శ్రీరాంనగర్ ఏ లోని శ్రీ శ్రీ శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కార్యక్రమాల కోసం ఈరోజు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దేవాలయ పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి మరియు భవిష్యత్తులో జరగబోయే ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడానికి ఈ కింది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన కమిటీ సభ్యుల వివరాలు గౌరవ సలహాదారులు నేమూరి సతీష్ గౌడ్, గుదే రాజశేఖర్, నేమూరి నరేష్ గౌడ్. సలహాదారులు: నేమూరి రమేష్ గౌడ్, ఉల్లెంగల బ్రహ్మాచారి, గుంటి సుజాత, పబ్బోజు బాలయాచారి, అంకయ్య గారి ఈశ్వరయ్య, సురిగి లక్ష్మణ్ గౌడ్, నేమూరి శ్రీనివాస్ గౌడ్. చైర్మన్: నిమ్మల నందు గౌడ్. ప్రెసిడెంట్: అరాస్ మహేష్. వైస్ ప్రెసిడెంట్స్: బూసిరెడ్డి మల్లారెడ్డి , మరియాల మహేష్ .సిద్దం సంతోష్, జనరల్ సెక్రటరీ: బద్రి వెంకట రమణయ్య. జాయింట్ సెక్రటరీ: మున్నూరు రాంచందర్, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్త, రాములు ట్రెజరర్: కోల శ్రీనివాస్ గౌడ్. వర్కింగ్ ప్రెసిడెంట్స్: బండ సిద్దులు, దార రాజేష్ , బుట్టు బాబురావు, గాజుల లక్ష్మి. ఆర్గనైజర్స్: రాజు , జగన్నాథం, చంద్రయ్య , కృష్ణ , భాస్కర్ రెడ్డి, చింటూ గౌడ్, వెంకటేష్. జగన్నాథం అంకుల్ ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరి సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు ఘనంగానిర్వహించబడతాయని తెలియజేయడమైనది.



# బీజేపీ -బీఆర్ఎస్ చీకటి ఒప్పందంతో పని చేస్తున్నాయ్

**-ఇంద్రనగర్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు,పిబ్రవరి 8 నీలగిరి వార్త :**

బీజేపీ –బీఆర్ఎస్ పార్టీ లు చీకటి ఒప్పందంతో పని చేస్తున్నాయ్ అని ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం ఇందిరా నగర్, సాయిపూర్ లలో 7,9,10,11, 12,28 వార్డు లో నిర్వహించిన ప్రచార సభల్లో మాట్లాడుతూ జనరల్ ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తున్నాం అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి తాండూర్ మున్సిపల్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేయ్యనుట్లుగా ప్రకటించడం జరిగిందన్నారు. రెండేళ్ల పాలనలో దాదాపు 100కోట్లతో అభివృద్ధి పనులు చేప్పడటం జరిగిందన్నారు. శివాజీ చౌక్ నుండి మల్ రెడ్డి పల్లి వరకు రూ. 2 కోట్లతో నూతన రోడ్ నిర్మించడం జరిగిందన్నారు. చిలుక వాగు,గొల్లచెరువు, పాత తాండూర్ రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. పాత తాండూర్ బ్రిడ్జి గత పాలకుల నిర్లక్ష్యంతో నష్టం ఎక్కువ జరుగుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తక్కువ మొత్తంలో నష్టం జరిగెట్లు డిజైన్ చేయడం జరిగిందన్నారు. తాండూర్‌బిహైదరాబాద్ రోడ్ పూర్తి చేయ్యడం జరిగిందని తెలిపారు. తాండూర్ పట్టణానికి దాదాపు 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనవి, లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం డబుల్ బెడ్ రూమ్స్ పంపిణీ చేస్తాం అన్నారు. తాండూర్ లో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా సాగుతుందన్నారు. నూతన రేషన్ కార్డులు ఇచ్చి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు. తాండూర్ పట్టణంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు కాగ్నా నది నుండి నీరు అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీత వేయ్యడం జరిగిందని వివరించారు. తాండూర్ పట్టణంలో మహిళలకు దాదాపు రూ.15 కోట్లు వడ్డీ లేని రుణాలు అందించడం జరిగిందన్నారు. రోహిత్ రెడ్డి అధికారం కోసం దుష్ప్రచారాలు చేస్తుండని విమర్శించారు. తాండూర్ యువతను తప్పుదొవ పట్టించి డ్రగ్స్, గంజాయికీ బానిస చేసినట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మెసపూరిత హామీలు నమ్మల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తు పై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారసింగ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్ తో పాటు,మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**- ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడి టేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ఱఅ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగి ంచుకోవాలని కలెక్టర్ సూచించారు.

# డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో బ్యాట్మింటన్ టోర్నమెంట్ విజేతలకి బహుమతులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో బ్యాట్మింటన్ టోర్నమెంట్స్ ఆదివారం రోజు జరిగాయి. ఈ క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీ కాంత్ , ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్, దోనెపూడి రమాదేవి , శ్రీమతి వల్లభనేని రాజరాజేశ్వరి , సత్యనారాయణ , వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీల్లో యువతీ యువకులు పెద్దవాళ్లు పిల్లలు అందరు సుమారు 100 మంది, 42 టీమ్స్ గా ఆటల్లో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఆదివారం రోజు ఉదయం నుంచి మధ్యాన్నం వరకు ఆటలు నిర్వహించారు. ఈ ఆటల్లో బహుమతులు గెలుచుకున్నవారు మొదటి బహుమతి – శ్రీ శ్రీ , నవీన్ రెండో బహుమతి – వెంకట్ , ప్రసాద్ మూడవ బహుమతి – రాజేష్ , ఆనంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మొవ్వ సత్యనారాయణ , మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీ కాంత్ ల చేతుల మీదగా ఆటలు పోటీలు కార్యక్రమం మొదలు పెట్టారు. అనంతరం ఈ ఆటల పోటీల్లో గెలుచుకున్న వాళ్లకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధి చేతుల మీదగా బహుమతులు బహుకరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్ లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆమనగల్ మున్సిపాలిటీ ఐదో వార్డులో ప్రచారం చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు

**కసిరెడ్డి నారాయణరెడ్డి పి జి ఆర్ కూతురు విజయరెడ్డి**

**5వ వార్డు ఇంచార్జ్ తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 08, నీలగిరి వార్త**

ఆమన్ గల్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 5 వ వార్డుల్లో కల్వకుర్తి శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించారు ఆమన్ గల్ మున్సిపాలిటీ . 5 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వగ్గు మహేష్ ని ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ ' చేయి' గుర్తుకు ఓటు వేసిలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వగ్గు మహేష్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు . అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొన్నారు ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి మేం కట్టుబడి ఉన్నాం అనీ . ఇప్పటికే 63 కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి మన అభ్యర్థులు గెలిస్తేనే రాష్ట్ర నిధులతో ఆమనగల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీ గా 'గా మార్చుకోగలం.

# 40వ కళ్యాణ మహోత్సవానికి మేడ్చల్‌మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారికి ఆహ్వానం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 280 వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలో నిర్వహించనున్న మల్లికార్జున స్వామిభ్రమరాంబిక దేవి 40వ వార్షిక కళ్యాణ మహోత్సవానికి కుత్బుల్లాపూర్ బీజేపీ కన్వీనర్ జె.కె. శేఖర్ యాదవ్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి అంత నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలో ఎవరూ లేరు

- కాంగ్రెస్లో చేరిన బస్మా సురుడు రేవంత్ వల్ల రాష్ట్రం నాశనం అయింది - -మండిపడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తాండూరు,పిభ్రవరి 8 నీలగిరి వార్త :**

రేవంత్ రెడ్డి అంత నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలో ఎవరూ లేరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరులోని ఇందిరా చౌక్ చౌరస్తాలో రోడ్డు షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ చేరిన బస్మా సురుడు రేవంత్ వల్ల రాష్ట్రం నాశనం అయిందని ఆరోపించారు. మరో రెండేళ్ల లో కాంగ్రెస్ ఖతం కావడం కాయమన్నారు. అనుముల రేవంత్ రెడ్డి అని కాకుండా లాగుల తొండల రెడ్డి అంటూ సంభోదించారు. ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతారు,ప్రజలకు నాలుగు మంచి మాటలు చెబుతారు కానీ చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి మిగిలిపోతాడని ఏద్దవ చేశారు. రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలుగా కేసీఆర్ గారిని తిట్టడం తప్ప చేసిందే ఏమి లేదన్నారు. ప్రతిరోజూ వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించాలో ఆలోచించడమే రేవంత్ రెడ్డి పని అని మండిపడ్డారు. అరకొర హామీలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. మోసం చేసే కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి కారు గుర్తుకు ఓటు వేసి గెలుపుంచాలని పిలుపునిచ్చారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తాండూరు మున్సిపల్ పరిధిలో 36వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపుంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నర్సిములు, శ్రీశైలం రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల కళ్లముందే అక్రమ కట్టడాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం

- అధికారుల ఉదాసీనత
- యజమానుల మొండితనం
- హైడ్రా (న్ణఋూఖా) జోక్యం చేసుకోవాలి

**మల్కాజ్గిరి, నీలగిరి వార్త ప్రతినిధి**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న ఈ కట్టడాలపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, అధికారులు కేవలం 'నోటీసుల' నాటకంతో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. జోనల్ ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో పలువురు యజమానులు ఎటువంటి అనుమతులు లేకుండా, లేదా అనుమతి పొందిన ప్లాన్ కు విరుద్ధంగా అదనపు అంతస్తులను నిర్మిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక నివాసితులు పదేపదే టౌన్ ప్లానింగ్ అధికారులకు, ఏసీపీ (ూాజూ) ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి 'నోటీసులు ఇచ్చాం' అని చెబుతున్నారే తప్ప, పనులను మాత్రం ఆపించడం లేదు.అధికారుల ఉదాసీనత

**- యజమానుల మొండితనం:**

నోటీసులు అందినప్పటికీ, యజమానులు ఏమాత్రం భయం లేకుండా పనులు కొనసాగిస్తుండటం గమనార్హం. "అధికారుల కళ్లముందే అక్రమ కట్టడాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం చూస్తుంటే. . ఇందులో అధికారుల హస్తం ఉందా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఇరుకైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో సతమతమవుతున్న మల్కాజ్గిరిలో, ఇలాంటి అక్రమ నిర్మాణాలు పెరిగితే భవిష్యత్తులో మౌలిక సదుపాయాలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది.

**హైడ్రా జోక్యం చేసుకోవాలి:**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న 'హైడ్రా' మరియు ఉన్నతాధికారులు మల్కాజ్గిరి జోనల్ ఆఫీస్ పరిసరాల్లో జరుగుతున్న నిర్మాణాలపై విచారణ జరిపించాలని బాధితులు కోరుతున్నారు. నోటీసులకే పరిమితం కాకుండా, తక్షణమే నిర్మాణాలను సీల్ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.







# కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వాల్సిందే

- టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు వచ్చేవరకు ఈ ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అండగా ఉంటుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫిరెన్స్ లో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ల సంఖ్యను భారీగా తగ్గించడానికి 252 జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చి తీరని అన్యాయం చేసిందని, గతంలో 239 జీవో ద్వారా 23 వేల అక్రిడిటేషన్లు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారు ఇస్తే ఆ సంఖ్యను పదివేల దాకా తగ్గించే దిశగా ఈ నూతన జీఓ వచ్చిందని ఆరోపించారు. అనేక పోరాటాలు చేసిన అనంతరం సవరణ జీవో 103 తీసుకువచ్చినప్పటికీ జర్నలిస్టులందరికీ న్యాయం జరగలేదని, కేవలం విభజించి పాలించాలన్న డెస్క్, బ్యూరో జర్నలిస్టులకు ఒకే రకమైన కార్డు మాత్రం ఇస్తామని ప్రకటించినప్పటికీ కేబుల్ జర్నలిస్టులకు సవరణ జీవోలో కూడా ఏమాత్రం న్యాయం జరగకపోవడం అన్యాయం అన్నారు. గతంలో ఐ అండ్ పి ఆర్ ద్వారా దాదాపు 44 కేబుల్ చానల్స్ కు రాష్ట్ర స్టయిల్ 12 కార్డులు చొప్పున జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఆ సంఖ్యను సున్నాకు పరిమితం చేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు. కేబుల్ రిపోర్టర్లకు న్యాయం జరిగే విషయంలో అవసరమైతే కోర్టుమెట్లు ఎక్కుతామని ప్రకటించారు. కేబుల్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ సంఘీభావంగా మల్టీ సిగ్నల్ ఆపరేటర్లు ఒకరోజు కేబుల్ ప్రసారాలను కొన్ని గంటలపాటు నిలుపుదల చేసి తమ నిరసన తెలపాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం నిరంకుశ ధోరణితో ముందుకు సాగుతోందని జర్నలిస్టులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా భవిష్యత్తులో మళ్లీ అధికారంలోకి వచ్చిన సందర్భం లేదని చెప్పారు. కేబుల్ చానల్స్ ను, శాటిలైట్ ఛానల్స్ ను వేరుగా చూడరాదని, అన్ని చానల్స్ లో పనిచేసేది జర్నలిస్టులే అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తు ఎరగాలన్నారు. ఎం ఎస్ ఓ ల సంఘం నాయకులు కొల్ల కిషోర్ మాట్లాడుతూ మల్టీ సిగ్నల్ ఆపరేటర్ల దృష్టిలో శాటిలైట్ ఛానల్ అయినా కేబుల్ ఛానల్ అయిన ఒకటే అని, అన్ని చానళ్లు కూడా వార్త ప్రసాదాలు అందిస్తాయన్నారు. కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ కు అన్యాయం జరిగితే ఒకరోజు కేబుల్ ప్రసారాలను నిలుపుదల చేసి తమ సత్తా ఏంటో చాటుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేబుల్ చానల్స్ నిర్వాహకులు, నాయకులు కడకంచి వెంకట్ ,చారి, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.




# ఇటు విద్యలో.... క్రీడారంగంలో సత్తా చాటుతున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల

- ప్రతిభకు కేరాఫ్ ఇండియన్ హెడ్స్ పాఠశాల
- చదరంగం టోర్నమెంట్ నిర్వహణ
- ప్రతిభ చాటిన విద్యార్థులకు ట్రోఫీలు, బహుమతులు ప్రధానం
- క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చెస్ చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం- ఇండియన్ హైడ్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయణి- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మనోహర్- విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి.
- చదరంగం మాస్టర్ వాన రాసి జగన్ సూచన

**నీలగిరి వార్త ప్రతినిధి**

**షాద్ నగర్ 08/02/2026**

విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి కృషి చేస్తున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం (చెస్) టోర్నమెంట్ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును వెలికితీసే వేదికగా నిలిచింది.పాఠశాల ఛైర్మెన్ భువనేశ్వర్ ,ద్రాక్షాయణి , మేనేజింగ్ డైరెక్టర్ సజ్జల మహేశ్వర్, విశ్వేశ్వర్, జగదీశ్వర్ అధ్యక్షతనతో చదరంగం టోర్నమెంట్ నిర్వహించారు.ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన వహించారు.మండల విద్యా అధికారి (ఎంఈఓ) మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్8 నుంచి అండర్16 వయస్సు గల దాదాపు 120 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా తలపడ్డారు. ప్రతి మ్యాచ్‌లో తెలివితేటలు, వ్యూహాత్మక ఆలోచన, ఏకాగ్రతతో ఆడుతూ చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల ఆటతీరును చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. చదరంగం వంటి మేధో క్రీడలు పిల్లల్లో ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందిస్తాయని చెస్ మాస్టర్ వాన రాసి జగన్ సూచించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ...క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం. విద్యతో పాటు క్రీడల్లోనూ పిల్లలు రాణిస్తేనే వారి భవిష్యత్ బలపడుతుంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం అని తెలిపారు. ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ... పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందిస్తాయని అన్నారు. చదరంగం క్రీడాతో ఆలోచనఆత్మక నిర్ణయాలు, మేధాశక్తి పెంపొందుతుందని, విద్యార్థులకు ఒత్తిడికి గురి కాకుండా చదరంగం మేలు చేస్తుందని గుర్తు చేశారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు. విజేతలను అభినందిస్తూ పాఠశాల నిర్వాహకులు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యా రంగంలోనే కాక క్రీడా రంగంలోనూ ప్రతిభకు కేరాఫ్ అడ్రస్‌గా ఇండియన్ హెడ్స్ పాఠశాల నిలుస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు గజ్వేల్ లోని మల్లన్న సాగర్ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ లోని 8వ ,9వ 10వ మరియు,11వ,12వ 19వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి గజ్వేల్ పట్టణంలో బైక్ ర్యాలీ తో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పూర్తిస్థాయి నిధులు రావాలన్నా రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , సిద్ధిపేట డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,, మాజీ డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి, బండి రమేష్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గణేష్ హోసింగ్ కాలనీ, మహానగర్‌లో రోడ్డుడ్రైనేజీ సమస్యలపై పర్యటన

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ (286 కుత్బుల్లాపూర్ డివిజన్ )పరిధి గణేష్ హోసింగ్ కాలనీ మరియు మహానగర్‌లో రోడ్డు, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని కాలనీల వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసిబీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పర్యటించి సమస్యల వివరాలు తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు కుమార్, యాదగిరి, నర్సింగ్ రావు, శేఖర్ హరి ప్రసాద్, సాయి, సంపత్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, కోర్మిళ్ల సంజీవ్ రెడ్డి, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, వినోద్, శ్రవణ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ ని కలిసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్ఠల్ నాయక్

**తాండూరు,పిభ్రవరి 8 నీలగిరి వార్త :**

తాండూరు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తాండూరుకి విచ్చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్ఠల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి, పట్లోళ్ల నర్సిములు తదితరులు ఉన్నారు.



# సీఎం కప్ రాష్ట్రస్థాయి చదరంగ పోటీకి ఎంపికైన క్రీడాకారులు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-08 నీలగిరి వార్త**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో జరిగినటువంటి సీఎం కప్ జిల్లాస్థాయి చదరంగం పోటీ బాలికల విభాగంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన దాసోహం ఆరాధ్య ప్రథమస్థానం సాధించగా, ద్వితీయ స్థానం గెలుపొందిన చిప్ప విజ్ఞస, బాలుర విభాగంలో మంగళపల్లి విద్యాధర్ ప్రథమ స్థానం సాధించగా,ద్వితీయ స్థానంలో ముత్యాల వసుదేవ్ హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ చదరంగ పోటీకి ఎంపికైనట్టు డి వై ఎస్ ఓ అక్కపాక సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాకారులు చదరంగం ఆడటం వల్ల విద్యార్థులకు మేధాశక్తి పెరిగి, సెల్ ఫోన్లకు ఆకర్షితులు కాకుండా ఉంటారని, క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ అక్కపాక సురేష్, పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గద్దాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొబ్బిలి శ్యామ్, ఓదెల మండల అధ్యక్షుడు ముత్యాల నాగరాజు, పెద్దపల్లి చెస్ అకాడమీ ఆర్గనైజ్ సెక్రెటరీ కే యం సూరజ్ బాన్ సింగ్ పాల్గొన్నారు..

# తాండూరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఏగుర వేస్తాం

- సాయిపూర్ లో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,పిభ్రవరి 8 నీలగిరి వార్త :**

తాండూరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఏగుర వేస్తాం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సాయిపూర్ లోని 09, 11, 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చైతన్య ప్రశాంత్, బంటు వేణు గోపాల్, పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నర్సిములు, బంటు వేణు, నీరజ బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రోహిత్ రెడ్డి నివాసానికి కేటీఆర్

**తాండూరు,పిభ్రవరి 8 నీలగిరి వార్త :**

తాండూరు మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసానికి విచ్చేసి తేనీటి విందులో పాల్గొన్నారు. పైలెట్ కుటుంబంతో ముచ్చటించారు.



రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కేటీఆర్

# ఇంటింట ప్రచారం లో పాల్గొన మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

ఈ రోజు శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మాకు ఇచ్చిన బాద్యత మేడ్చల్ నియోజికా వర్గం ఆలియాబాద్ మున్సిపల్ లో తొమ్మిది వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి యమునా శ్యామ్ కి మద్దతుగా ప్రతి ఇంటింటికి ప్రచారం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు.డోలి రమేష్,తుపాకుల జనార్ధన్, కోటేశ్వర,శ్రీధర్ గౌడ్, రాజకుమార్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారనినిరుగొండ జగదీష్ గౌడ్ మల్కాజిగిరి మాజి కార్పొరేటర్ తెలియజేశారు.




# ఇలియాస్ షరీఫ్ అధ్వర్యంలో మెడికవర్,ఎషాస్ హాస్పిటల్ ల సౌజన్యంతో మెడికల్ క్యాంపు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం ఎ నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్ ఆద్వర్యంలో మెడికవర్ హాస్పిటల్, ఎషాస్ హాస్పిటల్ ల సౌజన్యం తో మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. బీపీ, షుగర్, పల్స్ రేట్, హార్ట్ రేట్,ఈ సి జీ, కంటి చూపు పరీక్షలు, డెంటల్ లాంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖిల్ జన్మ దిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్ షరీఫ్, నదిమింటి కృష్ణ, ఎం నరసింహ, డప్పు రాములు, నాని, ఆసిఫ్, ప్రభాకర్, తౌసిఫ్, సమీర్, ఖుర్షీద్, యాదగిరి, కొండయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు. మెడికల్ క్యాంపు లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేసుకుని డాక్టర్ ల సలహాలు సూచనలు పొందారు.



# ఘనంగా ప్రారంభమైన సురారం కట్టమైసమ్మ తల్లి జాతర



ఎమ్మెల్యే కె పి వివేకానంద్



కొలను హన్మంత్ రెడ్డి

- ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి..బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద..
- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు...

**నీలగిరివార్త ప్రతినిధి**
**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి, సంప్రదాయాలు, సంస్కృతి మనకు ఆత్మగౌరవాన్ని ఇస్తాయని బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్నారు. సురారం ప్రాంతంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతరలో బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పీ. వివేకానంద గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థించారు. జాతర నిర్వహణ ఏర్పాట్లపై నిర్వాహకులను అభినందిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మన సంప్రదాయాలు, సంస్కృతి మనకు ఆత్మగౌరవాన్ని ఇస్తాయి. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, వారాల వినోద్, యాది రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, రాఘవ్ రెడ్డి, బాబు గౌడ్, సాయి గౌడ్, రాజ్ కుమార్, జానకి రామ్, కోలా శ్రీకాంత్, అజయ్, సంపత్, దినేష్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు బౌరంపేట్ శ్రీనివాస్ రెడ్డి, కుంట సిద్ది రాములు, సమ్మయ్య నేత, గుబ్బాల లక్ష్మినారాయణ, సాయి రామ్ రెడ్డి, ఘనీ మరియు ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి..**

**కుత్బుల్లాపూర మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్..**

సూరారం కట్ట మైసమ్మను స్థానిక కుత్బుల్లాపూర మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని సూరారం కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా ఈరోజు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు... .అనంతరం మాట్లాడుతూ కట్ట మైసమ్మ



కూన శ్రీశైలం గౌడ్

రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు...

**ఘనంగా శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవి జాతర మహోత్సవం లో పాల్గొనడం అదృష్టం....**

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి...**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవి జాతర సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజల్లో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ మరియు మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం - డ్రగ్స్, గంజాయి రహిత తాండూర్ గా మార్చడమే నా ధ్యేయం

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త**

తాండూరు, ఆరోగ్యమే మహాభాగ్యం - డ్రగ్స్, గంజాయి రహిత తాండూర్ గా మార్చడమే నా ధ్యేయం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. తాండూర్ ఎమ్మెల్యే గారి స్వగృహంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారిని కలిసిన పతంజలి మోగా సమితి తాండూర్ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్, సభ్యులు ఆదివారం కలవడం జరిగింది. యోగా ట్రస్ట్ కోసం కాంజాపూర్ వద్ద స్థలం ఇచ్చేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారు. స్థలం ఇవ్వడంతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడంతో యోగా పతంజలి సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హడావిడి జీవితంలో చాల వరకు ఆరోగ్యంపై దృష్టి సారించడం లేదు.ప్రతి రోజు మన కోసం మన ఆరోగ్యం కోసం సమయంను కేటాయించాలి. విచ్చల విడిగా డ్రగ్స్ గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు యువకులు బానిస అవుతున్నందున , వాటిని రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా ఉంది, పతంజాలి యోగ తాండూర్ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రతినిత్యం యోగ అభ్యసన చేయిస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుండటం అభినందనీయం కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు దారాసింగ్, పతంజలి యోగా సభ్యులు గౌరవ అధ్యక్షులు (ఉపాధ్యాయులు )శ్రీధర్ రెడ్డి, సలహాదారులు శ్రీనివాస్ (ఏ ఎస్ ఐ ), కోశాధికారి రమేశ్ (ఎల్ ఐ సి ), ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, కార్యదర్శులు వేరేషం, రాఘవేందర్, మల్లికార్జున్, మధుకర్, రాంపూర్ రమేష్, బీమేష్ చారి, ఉపాధ్యాయులు పండరి, నర్సిరెడ్డి, కృష్ణా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఇందూర్ వెంకట్, లక్ష్మణ్ చారి, బాలు, తదితరులు పాల్గొన్నారు.



# యాదవ యువత చైతన్యవంతులు అవ్వాలి

## - ఎంపీడీవో ముత్యాలరావు

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 08, నీలగిరి వార్త**

యాదవ యువత సామాజికంగా చైతన్య వంతులవ్వాలని ఎంపీడీవో ముత్యాలరావు అన్నారు. ఆదివారం మల్లెలమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు వేదిక ప్రాంగణం లో వెలమ రాజేందర్ అధ్యక్షతన జరిగిన మల్లెలమడుగు, మొండికుంట, రామచంద్రపురం గ్రామాలలోల సమావేశం నిర్వహించారు. తొలుత యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరించారు. క్యాలెండర్ అన్ని వర్గాల వారికి అనుకూలంగా సమగ్ర వివరాలతో ఉందని అన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన సారపాక సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల సత్యనారాయణ, కమలాపురం ప్రధానోపాధ్యాయులు బొల్లం ఐలయ్య, భద్రాచలం రిటైర్డ్ ఏ టి డబ్యూ ఓ తుప్పతూరి వీరసోములు,సర్గం బాలనర్సయ్య, తూము పెద్ద రాఘవులు లు ఉపన్యాసిస్తూ సమాజం లో బాగా వెనుక పడ్డ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా విద్య పై ద్రుష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ ఉపాధి రంగాలలో స్థిరపడి ఆర్థిక వనరులను సమీకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సమావేశంలో యాదవులు, దేవరపు శ్రీనివాస్, తూము చిన్న వీర రాఘవులు, కోడి పెద్ద వెంకన్న, బద్ది సందీప్, వేల్పుల నారాయణ, పసుల వినయ్, చిట్యాల సత్యం, బద్ది సాయిలు, బాతుక ఐలయ్య, తూము వెంకన్న,దారపు శ్రీనివాస్, మంగి విజయ్ తదితర యాదవులు పాల్గొన్నారు.



# వ్యాపార రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుంది

- బాచుపల్లిలో రామరాజు కాటన్ నూతన షోరూం ప్రారంభ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎల్పీ. విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి ప్రాంతంలో జాలీ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "రామరాజు కాటన్ షోరూం" ను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రారంభమవడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు,రాఘవేంద్రరావు, సుజాత, బొర్రా దేవి చందు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు బొబ్బా శ్రీనివాస్, సాంబశివ రెడ్డి, శ్రీకర్ గుప్తా, జశ్వంత్, స్వామి, ప్రదీప్, వైయస్సార్, నరసింహా రాజు, ప్రసాద్, మెహబూబ్, ఆనంద్ రెడ్డి, మహిళా నాయకులు లలిత, కృష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

# 44 వ వార్డు కౌన్సిలర్ గా బిక్కుమల్ల మంజుల ఉపేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- మాజి మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి - ఆదివారం వార్డులో జరిగిన ఆత్మీయ సమావేశంలో పెద్దసంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్య నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని 44 వ వార్డు నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కల్నల్ సంతోష్ బాబు మాతృమూర్తి బిక్కమల్ల మంజుల ఉపేందర్ కు వార్డు ప్రజలు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజి మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం 44వ వార్డులో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో పెద్దసంఖ్యలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ కల్నల్ సంతోష్ బాబు దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించారని, ఆయన తల్లి ఎన్నికల్లో నిలబడినప్పుడు ప్రజలందరూ అండగా నిలవాలని అన్నారు. కల్నల్ సంతోష్ బాబు వీరమరణం పొందిన సమయంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేటకు వచ్చి వారి కుటుంబాన్ని ఓదార్చారని , ఆ కుటుంబానికి అండగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేటలో రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో దోమలు, పందులు పెరిగాయని, ప్రజల సమస్యలు పెరిగాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ప్రతి ఇంటికి మహిళలకు నెలకు 2500 ఇస్తామని హామీ ఇచ్చారని, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పెన్షన్లు పెంచలేదని, మహిళలకు స్కూటీలు ఇవ్వలేదని తెలిపారు. రైతుబంధు 15000 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయాలేదని విమర్శించారు. సూర్యాపేటలో బిఆర్ఎస్ పాలనలో ఎక్కడ కూడా అరాచకాలు, రౌడియిజం లేకుండా చేశామని, శాంతిభద్రత పరిస్థితి అదుపులో



ఉంచామని, వ్యాపారులకు తాము అండగా నిలిచామని అన్నారు. మున్సిపాలిటీలో భవన నిర్మాణాలలో ఎవరిని బెదిరించలేదని అన్నారు. ఇప్పుడు పరిస్థితి అంతా మారిపోయిందని ప్రజలు రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో విసిగిపోయారని ఆయన చెప్పారు. వార్డు ప్రజలు బిక్కుమల్ల మంజులకు మద్దతు ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, వైశ్య వికాస వేదిక అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్త, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, సయ్యద్ సలీం, రాచర్ల కమలాకర్ వాసవి క్లబ్ సభ్యులు కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, బిక్కుమల్ల కృష్ణ, చల్ల లక్ష్మి ప్రసాద్, యామా ప్రభాకర్, కొండ్లె రంగయ్య, మిట్టపల్లి రమేష్, మనసాని నాగేశ్వరరావు, పోల రాధాకృష్ణ , చల్లా సత్యనారాయణ, రిటైర్డ్ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా

- రెండవసారి పోతురాజు సుధీర్ ఏకగ్రీవ ఎన్నిక నియామక పత్రం అందజేసి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఈనెల 14న జిల్లా అధ్యక్షునిగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడిలి ఉత్కంఠతరేపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుని ఎన్నిక లో రెండవసారి నవాబుపేట మండలం చిట్టి గిద్ద గ్రామానికి చెందిన పోతురాజు సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన పోతురాజు సుధీర్ కు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పోతురాజు సుధీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపిన ఆయన త్వరలోనే సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ కేంద్రంగా నిర్వహించి వికలాంగుల ఆవేదన దీక్ష ను విజయవంతం చేసేందుకు ఈనెల 14న తన ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో పర్యటించి పలు మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసి సంఘం బలోపేతానికి కృషి చేయడంతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పోరాటం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు

# 44 వ వార్డు కౌన్సిలర్ గా బిక్కుమల్ల మంజుల ఉపేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎడ్ల గంగా భవాని, పిల్లల రమేష్ నాయుడు లను గెలిపించాలని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు రాయని గూడెంలో , 15 వ వార్డులో జరిగిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని, పేదలకు రేషన్ కార్డులు ఇచ్చిందని, పేదలకు సన్న బియ్యం ఇస్తుందని, సన్న బియ్యంతో పేదల సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రతి వార్డులో పేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేస్తుందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని, కె సి ఆర్ కుటుంబ సభ్యులు వేల కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తుందని, బీసీలకు 48% టికెట్లు ఇచ్చిందని,





ఎస్సీలకు 9 టికెట్లు, ముస్లింలకు సూర్యాపేటలో 6 టికెట్లు ఇచ్చిందని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ లో ఎటువంటి విభేదాలు లేవని, అందరం కలిసిమెలిసి పనిచేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని వచ్చి సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, వేములకొండ పద్మ, అంజద్ బేగ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎడ్ల గంగా భవాని వీరమల్లు, పిల్లల రమేష్ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి 20 వార్డుల అభివృద్ధికి కృషి చేస్తా

- 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 20వ, వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించినట్లయితే 20 వార్డులను అభివృద్ధికి కృషి చేసి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం వార్డులోని ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వార్డులోని సమస్యలను తెలుసుకున్నానని వాటిని చైర్మన్ గా ఎన్నికై పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు తనపై ఆధార అభిమానాలు చూపిస్తున్నారని ఈనెల 11న జరిగే మునిసిపల్ ఎన్నికల్లో చేయి గుర్తు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు.



# 34 వ వార్డులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆశీర్వదించండి

- బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ
- 34 వ వార్డు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాంటెకార్ రఘుమోహన్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ స్థానిక 34వ వార్డులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థిగా కంటేకార్ రఘుమోహన్ ఆధ్వర్యంలో వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సబ్బండ జాతుల కోసం పుట్టిన పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని 34 వ వార్డులో స్థానికున్ని విద్యావంతుని మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. వార్డు ప్రజలతో మమేకమై పార్టీలకతీతంగా గెలిపించాలని బహుజనుల కోసం స్థాపించిన పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని అన్నారు. తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో వట్టే జానయ్య యాదవ్ సహకారంతో ముందుకు వెళ్తూ వార్డు అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే తీన్మార్ మల్లన్న బహిరంగ సభకు 34 వార్డు నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీతో తరలి వెళ్లారు. తనకు సహకరిస్తున్న వార్డు ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియ జేశారు.



# డబ్బు మద్యం పంపిణీ చేసే పార్టీలను ఓడించి ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి "డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 8**

మునగాల:కోదాడ టౌన్ ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో డబ్బు మద్యం పంపిణీ చేసే పార్టీల అభ్యర్థులను ఓడించి ప్రజలకోసం నిరంతరం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని డివైఎఫ్ఐరాష్ట్రఅధ్యక్షులు కోట రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆయన ఆదివారం కోదాడ పట్టణంలోని 8, 9,12,వార్డులలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు మద్యం పంపిణీ చేసి ఓట్లు దండుకునే పార్టీలను ఓడించి పేదల కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే నిరంతరం పేదల పక్షాన పోరాడతారని ఆయన గుర్తుచేశారు,ఇప్పటికే కోదాడ పట్టణంలో ప్రజా సమస్యల పైన పోరాడుతున్న పార్టీ సిపిఎం అని ఆయన గుర్తు చేశారు,ఈ ప్రచారకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సిపిఎం జిల్లానాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీసభ్యులు ఎస్కె సైదా, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సత్యనారాయణ, ప్రముఖన్యాయవాది ఉయ్యాల నరసయ్య, వెలిది పద్మావతి, సిపిఎం అభ్యర్థులు మిట్టగడుపుల ముత్యాలు, కుక్కడపు నలిని, నక్క కుమారి, సిపిఎం నాయకులు రామకృష్ణారెడ్డి, జానయ్య, మరి అన్న, జంగపల్లి శ్రీను, కుక్కడపు కళ్యాణ్ కుమార్, కుక్కడపు ప్రమీల, శ్యామల, నీరజ, తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గెలవడం ఖాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 20 వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గెలవడం ఖాయమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గడిచిన రెండేండ్ల లో కాంగ్రెస్ పార్టీ హయాంలో దేవరకొండ నియోజకవర్గంలో నయా పైసా అభివృద్ధి జరగలేదు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 16 వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రూప్ల నాయక్ గెలుపు కోరుతూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ ను, ఆయన ఇచ్చే హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అని ఆయన అన్నారు.రెండేండ్ల కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నది అని ఆయన తెలిపారు.రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి పట్టణ ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. దేవరకొండ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్, వడత్య రమేష్,గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, కౌన్సిలర్ అభ్యర్థులు విరమోని అంజి గౌడ్, ఖాదర్ తులసి నాయక్, బాబూజీ, బాబా,మురారి,చంద్రమౌళి,లక్ష్మణ్,పాషా,లోకేష్, తదితరులు పాల్గొన్నారు.



# పురోహిత బ్రహ్మ బిరుదు గ్రహీతలకు సన్మానం

- పంచాంగం ఆవిష్కరణ

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పురోహిత బ్రహ్మ అనే బిరుదును బ్రహ్మశ్రీ రామడుగు సూర్యనారాయణ మూర్తి, బ్రహ్మశ్రీ సురభి శర్మ , బ్రహ్మశ్రీ కుర్మేటి బిక్షపతి శర్మ, బ్రహ్మశ్రీ చింతలపల్లి రామశర్మ, బ్రహ్మశ్రీ వింజమూరి నరసింహమూర్తి, బ్రహ్మశ్రీ పాల గణపతి శర్మ ఆరుగురు బ్రాహ్మణులకు డాక్టర్ బ్రహ్మశ్రీ కృపా శ్రీనివాస శాస్త్రి చేతుల మీదుగా ఆదివారం కోదండ రామాలయంలో దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అందించారు. అనంతరం పరాభవనామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పురోహిత బ్రహ్మ బిరుదు పొందిన బ్రాహ్మణులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుప్ప శ్రీనివాస్ శాస్త్రి చేతుల మీదుగా అవార్డు గ్రహీతలకు అందజేసి పంచాంగ ఆవిష్కరణ గురించి అనేక విషయాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కురుమేటి రవి ప్రసాద్ శర్మ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి కన్వీనర్ వంశీకృష్ణ శర్మ గంప ప్రవీణ్ శర్మ, గాదె గిరిధర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## 14;వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పంతంగి దశరథ గౌడ్ ను గెలిపించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని 14 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంతంగి దశరథ గౌడ్ ను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం వార్డులో గడపగడపకు ప్రచారం చేస్తూ వార్డులో నూతనంగా రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. వార్డులో మంచినీటి సౌకర్యం మెరుగుపడే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. శనివారం ఎఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వార్డులో పర్యటించారని, 14 వ వార్డు ను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని, వార్డులో వరద నీటి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటిలో 14 వ వార్డు ను ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. వార్డులో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన అన్నారు.




## పదవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం చేసిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు చూరగొని ప్రజాసేవ చేయడానికి 10 వార్డులో పోటీ చేస్తున్న గుద్దేటి మాధవి సత్యం కు వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా దేవరకొండ 10వ వార్డు సభ్యులుగుద్దేటి మాధవి సత్యం హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కొనియాడారు. 10 వార్డ్ ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని, ప్రజలను నేరుగా కలుసుకొని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన నిరంతరం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని, అర్హులైన అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.



## బరఖత్ గూడెం హైస్కూల్2007=2008 పదవ తరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 8**

మునగాల:మండలపరిధిలోని బరఖత్ గూడెం హైస్కూల్ రెండు వేల ఏడుఎనిమిది విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పద్దెనిమిది ఏళ్ల తరువాత మళ్లీ కలుసుకున్న విద్యార్థులు పాఠశాల నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు గంగయ్య, హమీద్, కేవి, సాదే లక్ష్మీనారాయణ, వీరారెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో నాటి మాదిరిగా సరదాగా బెత్తం దెబ్బలుతిని ఆనందంవ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు గండు మహేష్, శ్రీకాంత్, వీరబాబు, లింగయ్య, నరేష్, బ్రహ్మం, సుందరయ్య, సైదులు, బడే మియా, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న బొడ్డు వెంకన్న యాదవ్

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/ఫిబ్రవరి 8**

తెలుగు రాష్ట్రాల్లోని బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, అధికారమే ధ్యేయంగా భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ) ఆధ్వర్యంలో ఈనెల 22న అమరావతిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే, అంబేద్కర్-మండల్, కర్పూరీ ప్రాంగణంలో బీసీ సింహ గర్జన నిర్వహించనున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు బొడ్డు వెంకన్న యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి అనంతరం మీడియాతో మాట్లాడారు. బీసీలపై దాడులు , సామాజిక బహిష్కరణ జరుగుతుందని, ఈ నేపథ్యంలో బీసీలకు రక్షణ చట్టం తేవాలని, రాజధాని ప్రాంతంలో బీసీ కులాల ఆత్మగౌరవ భవనాలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. బీసీ కులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. బీసీలకు విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో చట్టసభల్లో 44శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బీసీ సింహ గర్జనకు లక్షలాదిమంది బీసీలు తరలివచ్చి , జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




## రాజేష్ మృతి ముమ్మాటికీ పోలీసుల వేధింపులే- బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు

- రాజేష్ మృతిపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం: రామచందర్ రావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 8**

కోదాడ: దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి చెందడం అత్యంత దురదృష్టకర మని, ఇది పోలీసుల అతి ప్రవర్తన వల్లే జరిగిందని బీజేపీ నేత ఎన్. రామచందర్ రావు, ధ్వజమెత్తారు. ఆదివారం కోదాడలో రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాజేష్‌ను అక్రమంగా నిర్బంధించి, కోర్టులో హాజరు పరచకుండా నాలుగు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్పుకునే ప్రభుత్వం, దళితులపై జరుగుతున్న ఇలాంటి దాడులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు ఈ ఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇది కేవలం ఒక యువకుడి మృతి మాత్రమే కాదని, దళిత సమాజంపై జరుగుతున్న దాడిగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. బాధ్యులైన పోలీసుల పై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం భారీ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారుప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వారి వెంట మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జుట్టు కొండా సత్యనారాయణ, కొప్పుల నరసింహారెడ్డి,మురళీధర్ రెడ్డి, వంగవీటి శ్రీనివాస్,బండారు కవిత రెడ్డి, అంజియాదవ్, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల వెంకటరామయ్య,నూనె సులోచన, యదా రమేష్, యశ్వంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించండి

జనసేన పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- రాయల సునీత సతీష్ ను అధిక మెజారిటీతో గెలిపించండి
- జనసేనపార్టీకోదాడ పట్టణ అధ్యక్షుడు కుడుముల ప్రశాంత్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:ఫిబ్రవరి 8**

కోదాడ:పట్టణపరిధిలోని గాంధీనగర్, బాలాజీనగర్, లోని గల 8వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థి రాయల సునీత సతీష్, గెలుపును కాంక్షిస్తూ పట్టణ అధ్యక్షుడు కుడుముల ప్రశాంత్ ఆదివారంఅవార్డులో ముమ్మర ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ఓటర్లను రాయల సునీత కు ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా కోరారు. అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులలో పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాక్షేమమే విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి రాయల సునీత సతీష్,లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టణం, వార్డు అభివృద్ధి జనసేన పార్టీతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ సారథులు నాయకులు ప్రశాంత్, అంజి బాబు, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## మీ నమ్మకం నా బలం మీ అభివృద్ధి నా లక్ష్యం...!

- 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీద్ గెలుపు కోరుతూ ప్రచారం
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని తాను నివాసముండే 11వ వార్డు అభ్యర్థి ఎస్.కె నవీద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.ఈ నెల 11న జరిగే రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 11, వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్.కె నవీద్ గెలుపును ఆకాంక్షిస్తూ, ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రతి క్షణం, ప్రతి నిమిషం మీ ప్రతినిధిగా దేవరకొండ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడం నా ధర్మంగా భావిస్తూ, ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా వడివడిగా ముందుకు సాగుతున్నాను. దేవరకొండ నియోజకవర్గ కీర్తి, ప్రతిష్ఠను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో అహర్నిశలు కృషి చేస్తున్నాను.ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దస్తగిరి, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, శిరందాసు కృష్ణయ్య , పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేష్ గౌడ్, పవన్, నజ్మా బేగం, గుంజ రేణుక, పగిడిమర్రి రఘురాములు,ఖాజా, బడే బాబా, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ , యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మోహిన్, అబ్దుల్లా మొహమ్మద్ సాజీర్ ముజ్జు, ముబారస్, చరణ్ , మహమ్మద్ సాజీర్ , కామోజు మురళి, సోహెల్, రఫీ, ప్రజా ప్రతినిధులు, పట్టణ ముఖ్య నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్దులను గెలిపించాలి

- మాజి మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కొండపల్లి సాగర్ రెడ్డి, ఢిల్లీ పావని ఉపేందర్ లను భారి మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో 31,40 వ వార్డులో జరిగిన ఎన్నికల సమావేశాలలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి వ్యతిరేకులని అన్నారు. కాంగ్రెస్ అంటె కరువు,కన్నీరు,మోసం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో గత రెండు సంవత్సరాల నుంచి సూర్యాపేటలో దోమలు, పందులు పెరిగాయని అన్నారు. తాము పట్టణంలో ప్రతి వార్డులో సిసి రోడ్లు వేస్తే ప్రస్తుతం రోడ్లను తవ్వి ఆగం చేశారని. సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపిస్తే ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో జీవించే విధంగా పరిపాలన అందిస్తామని అన్నారు. 40 వ వార్డులో ఢిల్లీ పావనిని బెదిరిస్తే సహించేది లేదని ఆమెకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. కొండపల్లి సాగర్ రెడ్డిని 31వ ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మారిపెద్ది శ్రీనివాస్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## శివ సాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీస్ కి అవార్డుల పంట

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేటకు చెందిన శివ సాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీస్ కి గ్లోబల్ సోలార్ ఎక్స్ పోలో పి.యం సూర్య ఘర్ తెలంగాణలోనే అత్యధికంగా రూఫ్ టాప్ సోలార్ లు ఇన్ స్టాలేషన్ చేసినందుకు గాను సూర్యాపేట జిల్లా కి సంబంధించి డైమండ్ అవార్డు, నల్లగొండ జిల్లా కి సంబంధించి గోల్డ్ అవార్డు సోలార్ ఎక్స్ పో కన్వీనర్ అజయ్ గుప్తా చేతుల మీదుగా శివ సాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస్ గుప్తా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు లు రావడం సంతోషంగా వుందని, మరింత ఉత్సాహంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ తరఫున సాటిక దయాకర్, గెల్లి రాంప్రసాద్, చిలకమర్రి ఉమేష్ పాల్గొన్నారు. మిత్రులు శ్రేయోభిలాషులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.






## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నాంపల్లి, నీలగిరి వార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 8:**

: నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2005--06 బ్యాచ్ కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు..20 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులంతా కలిసి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపకలు అందజేశారు. కార్యక్రమంలో అశ్విని, సమీన్, విజయలక్ష్మి, పుష్పలత, బన్సీలాల్, వెంకటేష్, జాన్పాషా, కృష్ణయ్య చంద్రయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో అదునాతన వైద్య సేవలందిస్తున్న నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమర జీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 38వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 146మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో, పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోసం నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలియజేశారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ బీ హర్షవర్ధన్ ఎంబిబిఎస్ గార్లకు వైద్య సేవలకు సహకారం అందించిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి,మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, , షేక్ తానీష ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ గార్ల దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యంగారు అల్పాహార వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కొప్పుల వెంకటరామిరెడ్డి , ట్రస్ట్ సభ్యులు కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్,,షేక్ జమాల్




పాషా,వాలంటీర్ సేవలు అందించిన వల్లంచెట్ల భాస్కరరావు, చిట్లా భాస్కర రెడ్డి, మంకెనపల్లి నరసింహారావు, ,.కొత్త సోమశేఖర్ ,దండా సైదారావు,, షేక్ అబ్దుల్ నబీ, కొత్తూరు వెంకటా చారి, సామాల మల్లికార్జునరావు , కోడూరు రామకృష్ణ, బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ లయన్స్ క్లబ్ కు రెండవసారి రీజినల్ మీట్ లో అవార్డుల పంట

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ లయన్స్ క్లబ్ కు రీజన్ మీట్ లో అవార్డుల పంట పండింది . ఈ అవార్డులు పొందిన వారిలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, లయన్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ లయన్ కొండూరు ఆంజనేయులు ,జెడ్ సి వనం శ్రీనివాసుల కు అవార్డులను అందించారు. వీరితోపాటు క్లబ్ కు సైతం అవార్డుల పంట పండింది. ఆదివారం హైదరాబాదులోని దండు మల్కాపురంలో జరిగిన రీజన్ మీట్లో బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు తో పాటు దేవరకొండ లయన్స్ క్లబ్ కు సైతం అవార్డులను గవర్నర్ రేపాల మదన్మోహన్ రీజన్ 4 చైర్మన్ నరసింహ చెరుపల్లి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ రీజన్ 4 చైర్మన్ మాట్లాడుతూ దేవరకొండ లయన్స్ క్లబ్ విద్య ఆరోగ్య సామాజిక పర్యావరణ ప్లాస్టిక్ నివారణ మారకద్రవ్యాల నిర్మూలనా పట్ల అనేకమైనటువంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ఈ అవార్డులను అందించడం జరిగిందని గవర్నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య కోశాధికారి కొండూరు ఆంజనేయులు, లయన్స్ గాజుల రాజేష్ లయన్ సముద్రాల ధనంజయ, శ్యామ్ ప్రసాద్ రెడ్డి , నీల బుచ్చయ్య,డాక్టర్ పి జె సామ్సన్,కడారి బలరాం, కసిరెడ్డి రవీందర్ రెడ్డి ,వస్కుల సత్యనారాయణ,జెడ్ సి వనం శ్రీనివాసులు, పగిడిమర్రి శ్రీనయ్య, నల్లగాసు సత్యనారాయణ ,లు పాల్గొన్నారు.




# వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

**- స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 12 వార్డులలో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రచారం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీని గెలిపించి వర్ధనపేట మున్సిపాలిటీలో అభివృద్ధికై ప్రజలు సహకరిస్తారని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను కూడా పేదల పక్షపాతిగా ఉన్నాయని రానున్న రోజుల్లో వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ విజయం కై సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వరదన్నపేట అభివృద్ధికి దూరంగా ఉన్నది నేను వచ్చిన 25 నెలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పూనుకొంటూ ఇంటిగ్రేట్ స్కూల్. సబ్ జైలు, మినీ స్టేడియం, వంద పడకల ఆసుపత్రి, ఆర్డిఓ ఆఫీస్ కోసం జరుగుతున్న ప్రయత్నము, ముఖ్యంగా వర్ధన్నపేట సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నందుకు వర్ధన పేట ప్రజలు ఆశీర్వదించి వర్ధన్నపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా 12 మంది అభ్యర్థులను గెలిపించాలని కోరినారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ రేపు వర్ధన్నపేట మున్సిపాలిటీలో పర్యటించనున్న కేటీఆర్ కు వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఉన్న మేము పోటీలో నుండి తప్పుకుటం మరి ఇందిరమ్మ ఇండ్లు ఉంటే మీరు తప్పుకుంటారా అని చెప్పి సవాలు విసరడం జరిగింది అంతేకాకుండా గతంలో మీరు వేసిన శిలాఫలకాలన్నీ శవపలకాలే వలే వెక్కిరిస్తున్నాయని వాటి దగ్గర మీరు వెల్లి తప్పు అయిందని చెంపలు వేసుకోండని హితవు పలికినారు కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు నగర అధ్యక్షుడు మైసూర్ సురేష్ మండలాధ్యక్షుడు సత్యము సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్ పిన్నింటి అనిల్ రావు రాజిరెడ్డి 12 మంది పోటీ చేయుచున్న అభ్యర్థులతో పాటు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



# చండూరు అభివృద్ధికి పట్టం కట్టండి

**- డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత**

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 8:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి చండూరు అభివృద్ధికి పట్టం కట్టాలని నల్గొండ డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత అన్నారు. ఆదివారం చండూరులో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కలిమికొండా పారిజాత జనార్దన్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల తోనే కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, పేదలకు ఉచిత కరెంటు ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసి రేవంత్ రెడ్డి సర్కారు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి దొంగ హామీలతో ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి దోచుకోవాలని చూస్తున్నా యని విమర్శించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతోనే చండూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం తొమ్మిదో వార్డు అభ్యర్థి కలిపి కలిమి కొండ పారిజాత జనార్దన్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# న్యాయవాదులతో సమాచార అక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సమాచార హక్కు చైతన్య రాష్ట్రఎం వారి సౌజన్యంతో కారంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్లోని ఎస్ ఆర్ ఆర్ తోట పద్మశాలి పరపతి సంఘం హాల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రజాసంఘాల నేతలకు స్వచ్ఛంద సంస్థలు కు హైదరాబాద్ సీనియర్ న్యాయవాదులతో సమాచార హక్కు చట్టం 2005 పై ఉమెన్ రైట్స్ కన్స్యూమర్ రైట్స్ చైల్డ్ వెల్ఫేర్ క్రిమినల్ లా ఫైబర్ల ఫ్యామిలీ అండ్ ఉమెన్స్ లా చెక్ బౌన్స్ లా ఇన్సూరెన్స్ లా అవగాహన కల్పించిన వారి పేర్లు సమాచార హక్కు చైతన్య సమితి సాదుల పూర్ణచందర్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ కుమార్ గౌడ్ తరంగా ఫౌండేషన్ చైర్మన్ చిమ్మని లత సమాచారానికి చైతన్య సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ముదిగొండ చంద్రశేఖర్ అడ్వకేట్ వరంగల్ జిల్లా కోర్టు మడిపల్లి మహేందర్ వరంగల్ కోర్టు ఈసి మెంబర్కె. జగన్మోహన్ రావు న్యాయవాది వెంకటేశ్వర్లు చైర్మన్ వరంగల్ డివిజన్ డాక్టర్ దేవ సాంబమూర్తి ఉమెన్ రైట్స్ కార్యదర్శి అల్లం శ్రీనివాస్ మానవహక్కుల సంఘంగుటోజు వేణుశ్రీరామ్ మల్లేశం బుదారపు సాంబయ్య,జన్ను వైకుంఠం జిల్లా కమిటీ దేవులపల్లి కమలాకర్ నారాయణగిరి శ్రీనివాస్,శ్రీరామ్ పద్మ, ఓని రజిత, పోరండ్ల శ్రీధర్, రాజు వరంగల్ జిల్లా సభ్యులు వరంగల్ జిల్లా సీనియర్ అడ్వకేట్ పాల్గొన్నారు.




# శ్రీ గోవిందరాజుల స్వామి దేవస్థానం నూతన కార్యనిర్వక అధికారిగా

**- అద్దంకి నాగేశ్వరరావు నియామకం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం నందు నూతన కార్య నిర్వహణ అధికారిగా అద్దంకి నాగేశ్వరరావు ను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్చార్జి డిసి రామాల సునీత నియమించడం జరిగినది ఆదివారం మన గోవిందరాజస్వామి దేవస్థానకు బాధ్యతలు తీసుకుంటాకు విచ్చేసిన కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావుని శ్రీ గోవిందరాజస్వామి ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యులు వరియోగుల లక్ష్మణస్వామి ఆలయ అర్చకులు వరయోగుల ప్రసాద్ స్వామి గోవిందరాజస్వామి గుట్టపై స్వామివారి దర్శనము చేయించి స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి మంగళాశాసనములు కావించడం జరిగినది.



# రత్నగర్భ గణపతి పరపతి సంఘం సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న

**- టి పి సి సి కార్యదర్శి రత్నగర్భ గణపతి పరపతి సంఘం అధ్యక్షులు మీసాల ప్రకాష్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు, శ్రీ రత్నగర్భ గణపతి పరపతి సంఘం యొక్క 8వ వార్షిక సర్వసభ సమావేశము దయానంద కాలనీ యందు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము మీసాల ప్రకాశ్ అధ్యక్షతన జరిగినది. మొదటిగా సభనుద్దేశించి కార్యదర్శి శ్రీ కొత్తపల్లి గ్లాడ్సన్ సంఘం యొక్క వార్షిక నివేదిక ప్రవేశ పెట్టడం జరిగింది. ఇట్టి నివేదికను సర్వసభ్య సమావేశంలో హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. టిపిసిసి కార్యదర్శి పరపతి సంఘం అధ్యక్షులు మీసాల ప్రకాశ్ సంఘ అభివృద్ధి నిమిత్తం ఎలా ముందుకి వెళ్ళాలో తన ప్రసంగంలో చెప్పడం జరిగినది . దయానంద్ కాలనీ యజమానుల పరపతి సంఘం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు పరపతి సంఘం సభ్యుల కృషి అభినందియమని అన్నారు ఇంత వరకు సంఘ అభివృద్ధి నిమిత్తం సహకరించిన పరపతి సంఘం సభ్యులకు ముఖ్యులకు అభినందనలు తెలిపారు. దేవసాని శ్రీనివాస్ , సంఘ కోశాధికారి యొక్క వందన సమర్పణతో సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో సంఘ కమిటి సభ్యులు దొడ్ల పోలయ్య , పెంచలయ్య, కోనురెడ్డి మలారెడ్డి శ్రీ కాప శ్రీనివాస్ , డా. సురేష్ కుమార్ , సీ హెచ్. బాలరాజు , గూడ శారద హాజరయ్యారు.




# మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థుల గెలుపు కొరకై చిరు వ్యాపారాలను కలిసి ప్రచారం చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మన్నాల వెంకటరమణ. ఈ ఎన్నికల ప్రచారంలో వెంకటరమణ తో పాటు మాజీ శాసనసభ్యులు మూర్తినేని ధర్మారావు జిల్లా అధ్యక్షులు వల్లపు వెంకన్న మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యములో మేడారం వనదేవతలను దర్శించుకోని మొక్కులు

**- చెల్లించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మేడారం వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజుల గద్దెలను దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమములో మార్తి వెంకటరామయ్య, చిగురుపాటి పర్షవర్ధన్ , షేక్ మహబూబ్ పాషా, గరిడేపల్లి నాగరాజు, గుండా నరేష్, షేక్ షాజహాన్, తంగెల్ల నరేష్, మార్తి భరత్, షేక్ సైదా, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ లాల్ పాషా , రావూరి సాయి, బచ్చలకూరి వీరబాబు, బచ్చలకూరి సాయి , వెలిశాల సతీష్, సొంటి కార్తీక్ ,మామిడి యుగంధర్ ,తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన

- ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాలను కౌంటింగ్ హాలు సందర్శించిన. - కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత గా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదసంబంధిత అధికారులకు సూచించారు.ఆదివారం నర్సంపేట మున్సిపాలిటీకి సంబంధించిననర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించి, పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా, సామగ్రి పంపిణీ మరియు స్వీకరణ ప్రక్రియలు సకాలంలో పూర్తయ్యేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, సీబీసీడీఓ పుష్పలత, మ్యూనిసి8కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరకాలకు కావాల్సిన ప్రతీ పనికోసం నిస్వార్థనగా పని చేసే నాయకుడు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

- 22మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం.
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంది.- ఎ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని కుంకుమేశ్వర ఆలయం సమీపంలో పరకాల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా రెవిన్యూ, గృహ నిర్మాణాల, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ఎంపీ కడియం కావ్య, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీ గుండెల్లో ఉన్న ఇందిరమ్మ పార్టీ, కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలలో నిరంతరం ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దొరల ప్రభుత్వం కాదని ప్రజా ప్రభుత్వం అన్నారు. మామునూర్ ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు ప్రధాన పాత్రుడు,అపరమైన అనుభవం కలిగిన,పరకాలకు కావాల్సిన ప్రతీ పనికోసం నిస్వార్థనగా పని చేసే నాయకుడు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అని అన్నారు.ఒక్కరూపాయి కూడా లంచం లేకుండా ఇల్లు కట్టుకున్న అర్హు లకు డబ్బులు నేరుగా వారి అకౌంట్లో జమ చేస్తున్నాం అని,త్వరలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాము, పంట పొలాలకు పట్టాలు చేస్తాం అన్నారు. పట్టుదలతో పరకాల ఎమ్మెల్యే ఇంటిగ్రెటెడ్ స్కూల్ నాతో శాంక్షన్ చేయించాడుకెసిఆర్ హామీలన్నీ సొల్లు పురాణాలు,బిఆర్ఎస్ ఉద్యమకారులు చెప్పే సొల్లు పురాణం వింటే మీ మైండ్ బ్లాక్ అవుతుంది.వంద పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభం చేస్తాం అన్నారు. పరకాల పట్టణంలో ముస్లిం సోదరులకు షాదీఖానా భవన నిర్మాణం ఇవ్వడానికి హామీ ఇస్తున్నా అని అన్నారు.అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని,ఉచిత కరెంట్, సన్నబియ్యం, ఉచిత ప్రయాణం,రైతు రుణమాఫీ,వరి పంటకు బోనస్, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసుకుందామన్నారు. కాళేశ్వరం కమిషన్ కోసం కట్టారు, రంగురంగుల కండువాలు వేసుకున్న నాయకులకు తగిన బుద్ధి చెప్పాలి.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని, ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్ బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకుంటే, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య మాట్లాడుతూ మీరు నమ్మి గెలిపించుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ మీ నమ్మకాన్ని ఓమ్ము చేయరు అని అన్నారు.పరకాలలో దళిత కాలనిలు మారాలంటే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డీతోనే సాధ్యం అని, కాంగ్రెస్ మున్సిపాలిటీ 22 వార్డుల కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ గా నిలబడిన వ్యక్తులు మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి బినామీలు. పరకాలకు పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# మున్సిపల్ ఎన్నికలు జరిగే పరిధిలో బయటి వ్యక్తులు వుండరాదు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




మున్సిపల్ ఎన్నికల సంబంధించి రేపు సాయంత్రం 5 గంటలకు ఎలక్షన్ ప్రచారం ముగుస్తుంది, తరువాత బయటి వ్యక్తులు ఎన్నికలు జరిగే ప్రాంతాలలో ఉండరాదు .అలా ఉన్నట్లు అయితే వారిపై చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే జనగామ, ఘన్పూర్, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట పట్టణాల్లో ప్రచారం రేపు సాయంత్రంతో ముగియనున్న నేపథ్యంలో, ఎన్నికల ప్రచారం నిమిత్తం బయటి ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ పార్టీల నాయకులు , కార్యకర్తలు , ప్రచార సిబ్బంది ఇతరులు అందరూ తప్పనిసరిగా రేపు సాయంత్రం 5.00 గంటల లోపు తమ తమ గమ్యస్థానాలకు తిరిగి వెళ్లిపోవాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పి. తెలియజేయడమైనది. నిర్దేశిత సమయం అనంతరం కమిషనరేట్ పరిధిలో అనవసరంగా సంచరిస్తున్నట్లు గుర్తించినట్లయితే, సంబంధిత వ్యక్తులపై ఎన్నికల నిబంధనలు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ప్రజలు రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరడమైనది.

# వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

- స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 12 వార్డులలో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రచారం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీని గెలిపించి వర్ధనపేట మున్సిపాలిటీలో అభివృద్ధికై ప్రజలు సహకరిస్తారని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను కూడా పేదల పక్షపాతిగా ఉన్నాయని రానున్న రోజుల్లో వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ విజయం కై సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాటాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వరదన్నపేట అభివృద్ధికి దూరంగా ఉన్నది నేను వచ్చిన 25 నెలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పూనుకొంటూ ఇంటిగ్రేట్ స్కూల్. సబ్ జైలు, మినీ స్టేడియం, వంద పడకల ఆసుపత్రి, ఆర్డిఓ ఆఫీస్ కోసం జరుగుతున్న ప్రయత్నము, ముఖ్యంగా వర్ధన్నపేట సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నందుకు వర్ధన పేట ప్రజలు ఆశీర్వదించి వర్ధన్నపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా 12 మంది అభ్యర్థులను గెలిపించాలని కోరినారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ రేపు వర్ధన్నపేట మున్సిపాలిటీలో పర్యటించనున్న కేటీఆర్ కు వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఉన్న మేము పోటీలో నుండి తప్పుకుటం మరి ఇందిరమ్మ ఇండ్లు ఉంటే మీరు తప్పుకుంటారా అని చెప్పి సవాలు విసరడం జరిగింది అంతేకాకుండా గతంలో మీరు వేసిన శిలాఫలకాలన్నీ శవపలకాలే వలే వెక్కిరిస్తున్నాయని వాటి దగ్గర మీరు వెళ్లి తప్పు అయిందని చెంపలు వేసుకోండని హితవు పలికినారు కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు నగర అధ్యక్షుడు మైసూర్ సురేష్ మండలాధ్యక్షుడు సత్యము సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్ పిన్నింటి అనిల్ రావు రాజిరెడ్డి 12 మంది పోటీ చేయుచున్న అభ్యర్థులతో పాటు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు




# రేపు నీటి సరఫరా బంద్

- బల్దియా ప్రధాన కార్యాలయం ముందు పైప్ లైన్ కు కొనసాగుతున్న లీకేజీ మరమ్మత్తు పనులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ప్రధాన పైపులైను కు లీకేజీ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న దృష్ట్యా నేడు (సోమవారం) నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాసరావు నేడోక ప్రకటనలో తెలిపారు.ప్రధాన పైప్ లైన్ కు లీకేజీ మరమత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యం లో నగర పరిధి లోని రంగంపేట,రాజీవ్ కాలనీ, పోతన నగర్,కాపువాడ,చెరబండ, రాజు నగర్,దుర్గాదేవీ కాలనీ,గాయత్రీ కాలనీ,విశాల్ మార్ట్,అభయాంజనేయ స్వామి టెంపుల్ ఏరియా,ప్రకృతి చికిత్సలయం,ద్వారక నగర్, మట్టెవాడ, కంటి ఆసుపత్రి, ఎన్ టి ఆర్ నగర్ ,ఆటో నగర్, ఎం జీ ఎం,హంటర్ రోడ్,కే ఎం సి,పోచమ్మ మైదాన్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి బల్దియా కు సహకరించాలని ఇంచార్జి ఎస్ ఈ కోరారు.

# గెలుపు దిశగా దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జవాజీ రామస్వామి

13వ వార్డులో కారు గుర్తు జోరు - ఊపందుకున్న ప్రచారం

**కల్వకుర్తి ఫిబ్రవరి 8 నీలగిరి వార్త**

కల్వకుర్తి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎడ్మ సత్యం, ఏడ్మ రాధిక బలపరిచిన 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జవాజి రామస్వామి నీ గెలిపించాలని ఈ సందర్భంగా అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారభేరి మోగించి ఇంటింటి ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జవాజీ రామస్వామి. జోరుగా ఇంటింటి ప్రచారం బారి ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరి ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది 13,వ వార్డు ప్రజల నుంచి ఎనలేని ప్రజాదరణ తో ప్రజలు ఆశీర్వదిస్తున్నారు ఎన్నికల ప్రచారాల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వైస్ మాజీ ఎంపీపీ గోవర్ధన్. సర్పంచ్ కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లేష్ బొల్లె ఈశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కెసిఆర్ కు బహుమతి ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటు వంటి ఉత్త హామీలను నమ్మి మోసపోవద్దని మహిళలకు వివరించడం జరిగింది. మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఆసరా పింఛన్లు, ఆటో కార్మికులకు బకాయిలు చెల్లించలేని కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పలని 13వ వార్డు కౌన్సిలర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో 19వ వార్డు జవాజీ రామస్వామి కల్వకుర్తి మండల జనరల్ సెక్రెటరీ దోక్క లింగమయ్య మార్చాల ఉపసర్పంచ్ ఎండి నిజాముద్దీన్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# 25 వార్డు లో బీజేపీ అభ్యర్థి బిల్లా కృష్ణహరికు ఇన్చార్జి వికాస్ ఆధ్వర్యంలో ప్రచారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 25 వ వార్డు బిజెపి అభ్యర్థి అయిన బిల్లా కృష్ణకు వేములవాడ బిజెపి నియోజకవర్గం ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు ప్రచారం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి బిజెపి అభ్యర్థి అయిన బిల్లా కృష్ణ కమలం గుర్తుపైన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు మరియు ప్రధాన కూడలిపై వార్డ్ ప్రజల మధ్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమిపాలైన బిల్లా కృష్ణ హరి ఏ పార్టీ మారకుండా బీజేపీలో ఉండుకుంటూ హిందుత్వంపై ప్రజలకు తెలపడం జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆశీస్సులతో 25వ వార్డులో ఈసారి బిజెపి అభ్యర్థి బిల్లా కృష్ణ హరి గెలుపు ఖాయమని వికాస్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో అల్లాడి రమేష్ బండ మల్లేశం సత్యం బిజెపి శ్రేణులు కార్యకర్తలు మహిళలు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచార నిర్వహించారు.






# రుద్రవరం లో నడిగొట్ల హరికృష్ణ న్యాయవాది స్వంత ఖర్చులతో ఏర్పాటు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు త్రాగు నీటి సరఫరాలి లేదు అని గ్రామ సభలో టీచర్ తెలియజేస్తే త్రాగు నీళ్ళ కోసం =ూ వాటర్ ప్లాంట్ ను నడిగొట్ల హరికృష్ణ న్యాయవాది స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమన్నీ గ్రామ పాలకవర్గం చేతులమీదుగా ప్రారంభం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊరడీ సునీత రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బెజుగం మహేష్, వార్డు సభ్యులు సంతపురీ లావణ్య మహేందరెడ్డి, తాడేం లత శ్రీనివాస్, ఎరుగొక్కుల రేవతీ బాలయ్య,బాణాల రాజు గుండెల్లి శ్రీనివాస్ మరియు ఎరుగోక్కుల రమేష్ పాముల వంశీ పాసుల మధు గ్రామ ప్రజలు పాల్గొన్నారు రుద్రారం గ్రామంలోని శాంతాపూర్ మహేందర్ 10 కుర్చీలు జెండా గద్దె నిర్మాణం చేస్తా అని తెలిపారు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.





# మార్పు కోరుతున్న 26వ డివిజన్ ప్రజలు..!!

- ప్రజల తీర్పు స్పష్టం.. ఉంగరం గుర్తుకే ఓటు..
- అనిత చౌదరికి పెరుగుతున్న ప్రజల సంపూర్ణ మద్దతు.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 08 :**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్‌లో ఎన్నికల వాతావరణం ఆసక్తికరంగా మారింది. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కార్పొరేటర్ అభ్యర్థులు కోయ అనిత, విజయ్ చౌదరి రోజురోజుకు ప్రజల మద్దతు మరింత బలపడుతోంది. గడపగడపకూ ప్రచారం చేస్తూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్న ఈ జంటకు డివిజన్ వాసుల నుంచి హృదయపూర్వక స్పందన లభిస్తోంది. ప్రతి ఇంటా వినిపిస్తున్న మాట ఒక్కటే "ఈసారి మా ఓటు ఉంగరం గుర్తుకే" అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. అభివృద్ధే లక్ష్యండ సేవే ప్రాధాన్యం డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన అజెండా అని కోయ అనిత విజయ్ చౌదరి తెలిపారు. మాటలకంటే పనుల ద్వారానే తమ నిబద్ధతను నిరూపిస్తామని చెబుతూ, స్పష్టమైన కార్యాచరణతో ప్రజల ముందుకు వస్తున్నారు. ప్రజల అవసరాలే తమ ప్రణాళికలకు మార్గదర్శకమని వారు పేర్కొంటున్నారు. ప్రజల నమ్మకమే బలం గెలుపు దిశగా ఉంగరం గుర్తు 26వ డివిజన్‌లో ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణను చూస్తే, మార్పు దిశగా ప్రజలు నిర్ణయం తీసుకున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. పెరుగుతున్న మద్దతుతో కోయ అనిత విజయ్ చౌదరి జంట విజయ దిశగా దూసుకుపోతున్నారన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలుస్తున్న ఈ డివిజన్ వాసుల విశ్వాసమే ప్రధాన బలంగా మారుతోంది.



# ఆడబిడ్డ పుడితే పదివేలు

- వేములవాడలో బిఆర్ఎస్ అభ్యర్థి కుమార్ వినూత్న ప్రచారం
- 4వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మారం కుమార్ వినూత్న హామీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ 4వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మారం కుమార్ వినూత్న హామీతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఆడబిడ్డ పుడితే పదివేలు రూపాయలు, మగ పిల్లాడు పుడితే ఐదు వేల రూపాయలు ఇస్తానని ఆయన ఓటర్లకు హామీ ఇస్తున్నారు. వార్డు పరిధిలో నిరుపేదలు చనిపోతే దహన సంస్కారాలకు ఐదు వేల రూపాయల నగదు తో పాటు, 25 కిలోల బియ్యం అందజేస్తానని హామీ ఇస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రజలకు హామీలు ఇస్తున్న తీరు హర్షం వ్యక్తం అవుతోంది

**గెలుపు దిశగా 4 వ వార్డు అభ్యర్థి**

**మారం కుమార్ మద్దతుగా పొలాస నరేందర్ విస్తృత ప్రచారం**

మారం కుమార్ గెలుపు కాయమంటూ, బ్రహ్మరథం పడుతున్న 4 వ వార్డు ప్రజలుమారం కుమార్ చేసిన అభివృద్ధిని చూసి మరో మారు గెలిపించ బోతున్న 4 వ వార్డ్ ప్రజలుమల్లీ మున్సిపల్ పై గులాబి జెండ ఎగరడం ఖాయం అంటున్న మాజీ సర్పంచ్ పొలాస నరేందర్ మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా బీఆర్ఎస్ పార్టీ 4 వ వార్డ్ అభ్యర్థి మారం కుమార్ కు మద్దతుగా పొలాస నరేందర్ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొలాస నరేందర్ ఇంటింట ప్రచారం చేస్తూ,గతంలో మారం కుమార్ 4 వ వార్డులో ఎంతో అభివృద్ధి చేశాడని,చేసిన అభివృద్ధి మనందరికి స్పష్టంగా కనబడుతుందని అభివృద్ధిని చూసి మరో మారు అవకాశం కల్పించాలని ఓటర్లను నరేందర్ కోరారు 4 వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా నిలుచున్న మారం కుమార్ మాట్లాడుతూ గత 5 ఏండ్ల పాలనలో వార్డులో విద్యుత్ సౌకర్యం,మంచినీటి సౌకర్యం,మురికి కాల్వల నిర్మాణం,సిమెంటు రోడ్ల నిర్మాణం వివిధ రకాల పెన్షన్ల మంజూరు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందనీ, మరో సారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మారం కుమార్ ఓటర్లను కోరారు.








# కరాటేతో ఆత్మరక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

- ఘనంగా వేములవాడలో ఉత్తర తెలంగాణ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్2026

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నేటి సమాజంలో ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికీ అత్యవసరమైందని, ముఖ్యంగా విద్యార్థులు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ప్రముఖులు పేర్కొన్నారు. కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం ఏకాగ్రతను పెంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఒకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, వేములవాడ బీసీ సాధికారిత సంఘం సహకారంతో వేములవాడ బైపాస్ రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ 5 లెవల్ జిల్లాల ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్2026 పోటీలు వైభవంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి మాస్టర్ మన్నన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఉత్తర తెలంగాణకు చెందిన 12 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ"కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుంది. ఇది యువతలో సాహసాన్ని పెంచి జీవిత సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుంది" అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, కరాటే విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో లక్ష మందికి కరాటే శిక్షణ ఇవ్వడమే ఈ సంస్థ లక్ష్యం అని తెలిపారు. కరాటే మాస్టర్స్ సంపత్ కుమార్, వసంత్ కుమార్ మాట్లాడుతూ, కరాటే సాధన ద్వారా శరీరం చురుకుదనం పొందడంతో పాటు ప్రమాద సమయంలో తక్షణ స్పందన సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించడంలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఒకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ చీఫ్ ఆర్గనైజర్ ఎం.ఏ. మన్నన్ మాట్లాడుతూ, సంస్థ స్థాపించి 35 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఇప్పటివరకు సుమారు 35 వేల మందికి శిక్షణ అందించామని తెలిపారు. రాష్ట్రంలోని 20కు పైగా జిల్లాల్లో ఇన్‌స్ట్రక్టర్లు సేవలందిస్తున్నారని చెప్పారు. ఈ చాంపియన్‌షిప్‌లో 100 మంది బ్లాక్ బెల్ట్ క్రీడాకారులు పాల్గొనగా, దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథులు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, బీసీ జర్నలిస్ట్ జేఏసీ కన్వీనర్ కొత్త లక్ష్మణ్ పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పోలాస నరేందర్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కరాటే మాస్టర్స్, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ పోటీలు ఉత్తర తెలంగాణలో క్రీడాస్ఫూర్తిని మరింత పెంచేలా విజయవంతమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, మెండయ్య, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, జాలిల్, లింగయ్య, రమేష్ పెద్ద ఎత్తున పిల్లలు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం వేములవాడ మున్సిపల్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి.
- ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి, ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు.
- మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు
- వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు వేములవాడ మున్సిపల్ పరిధిలో జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలని,ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అక్రమ మద్యం డబ్బు,ఇతర వస్తువులు రవాణా చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.ఫ్లాగ్ మార్చ్ లో టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఆర్.ఐ సురేష్ ఎస్.ఐలు రామ్మోహన్, రాజు,శ్రావణ్ యాదవ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








# 28వార్డులో అడుగడుగునా చల్మెడకు స్వాగతం పలుకుతున్న ప్రజానీకం

- పైడ స్వప్న శ్రీనివాస్ కే మా ఓటు అని ప్రతి ఒక్కరూ కెసిఆర్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నారు
- మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలి. చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైడ స్వప్న శ్రీనివాస్ కు మద్దతుగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారం నిర్వహించారు ఇచ్చట గూడూరి ప్రవీణ్ కుమార్ మరియు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# 13 వార్డ్ అభ్యర్థి లింగంపల్లి మమత శ్రీనివాస్ కు మద్దతుగా చల్మెడ లక్ష్మీనరసింహారావు ఇంటింటి ప్రచారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో దీ=ా పార్టీ లింగంపల్లి మమత శ్రీనివాస్ కు మద్దతుగా బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ వార్డు ప్రజలు లింగంపల్లి మమత శ్రీనివాసులకు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో మోసం చేశారని ప్రజలందరూ కేసీఆర్ అభివృద్ధి పనులను గుర్తించుకొని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఇచ్చట గూడూరి ప్రవీణ్ కుమార్ మరియు కొనయపల్లె వార్డ్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ వెంకట్ రెడ్డి నాయకులు చందుర్తి మండల అధ్యక్షులు మ్యకల ఎల్లయ్య దప్పుల అశోక్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# 35వ డివిజన్ లో మెంగని మాధవీలత జోరుగా ప్రచారం

- ప్రజల ఆశీస్సు ,నిజాయితీ నా ఆయుధం..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

35వ డివిజన్ అభ్యర్థి. మేంగని మాధవి లత జోరుగా ప్రచారం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేసిన మహిళగా ఉన్న మాధవి లత మాట్లాడుతూ.."నీతే నా ఆయుధంగా నిజాయితే నా పెట్టుబడిగా మీ ఆశయమే నా సంకల్పంగా బడిలో అక్షరాలు నేర్పిన చేతితో మన 35వ డివిజన్ అభివృద్ధికై గంజాయి వనంలో ఒక తులసి మొక్కలా మీ ముందుకు వస్తున్న" నమ్మకంతో నమ్మదగ్గ ప్రత్యామ్నముతో కార్పొరేషన్ ఎన్నికలలో కార్పోరేటర్ బరిలో ఇంటి ఆడబిడ్డలా–మీసేవకురాలీగా ఎలాంటి తప్పుడు దందాలకు, రాజకీయాలకు, బ్రోకర్ గిరికి, బద్మాష్గిరి బానిసత్వానికి పూర్తి వ్యతిరేకంగా పనిచేస్తానని మీ సంకల్పమే నా ధ్యేయంగా మీ ఆశీస్సులతో "సింహం గుర్తుపై" పోటీ చేయడానికి మన డివిజన్ నవనిర్మాణ సైనికురాలిగా మీ ముందుకు వస్తున్నాను. తప్పక మీ ప్రేమ ఆదరాభిమానాలు ఆశీర్వాదాలు మరి ముఖ్యంగా మీ నమ్మకాన్ని నాపై ఉంచుతారని ఆశిస్తూన్నాను. ప్రజల ఆశీస్సులతో డివిజన్ అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ నా ఈ చిన్న అవకాశాన్ని ,అభిమానం చూపుతూ నన్ను గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు.



# నియోజకవర్గ ఖోఖో పోటీలో ద్వారక బాలికల ప్రతిభ

**దండేపల్లి పిబ్రవరి-08 నీలగిరి వార్త**

సీఎం కప్ నియోజకవర్గస్థాయి ఖోఖో పోటీలో దండేపల్లి మండలం ద్వారక బాలికలు ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న నరసయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రీతి వెల్లడించారు... మంచిర్యాలలో జరిగిన పోటీలో బాలికలు ప్రథమ స్థానం సాధించగా వీరికి జిల్లా యువజన అధికారి హనుమంత రెడ్డి కప్ అందజేశారు.... కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రోజీ వరకుమారి, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు...



# మీ కొడుకుగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించండి

### 16వ వార్డు అద్భుతంగా అభివృద్ధి చేసి చూపిస్తా

### 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఊరి హరికృష్ణ

**కొల్లాపూర్ నియోజక వర్గం నీలగిరి వార్త**

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 16వ వార్డ్ అభ్యర్థి ఊరి హరికృష్ణ ఇంటింటి ప్రచారం చేస్తూ 16వ వార్డు లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఊరి హరికృష్ణ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 16వ వార్డ్ ఓటర్లను కోరారు. అత్యధిక ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఓటర్లు ఊరి హరికృష్ణ కు జై కొడుతూ టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేస్తామని 16వ వార్డు ఓటర్లు హామీ ఇస్తున్నారు. అభ్యర్థి ఊరి హరికృష్ణ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి కొల్లాపూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని 16వ వార్డు అభివృద్ధికి తోడ్పటు అందిస్తానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని 16వ వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, 16వ వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి కోసం, పాటు పడతానని ప్రజలకు వాగ్దానం చేసారు. 16వ వార్డ్ ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం, ఏ ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలుస్తానని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని 16వ వార్డు సభ్యులకు ఊరి హరికృష్ణ హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు అభ్యర్థి ఉరి హరికృష్ణ, వార్డు ఇంచార్జ్ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ముస్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - చెరుకుపల్లి నరేందర్

**బయ్యారం నీలగిరి వార్త ఫిబ్రవరి 8.**

బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు కౌన్సలర్ కొండపల్లి సరిత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాశబోయిన గణేష్, రావుల సందీప్, రాయల సాయి కుమార్, నిమ్మల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఇరవై ఏళ్లుగా ఎన్నికలే లేని మణుగూరు

## మున్సిపాలిటీగా ఉన్నా ప్రజాస్వామ్యం దూరం

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 08, నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం ఇరవై ఏళ్లుగా ఎన్నికలు లేకుండా కొనసాగుతోంది. 200405లో మున్సిపాలిటీగా ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడం పట్ల స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. మణుగూరు మున్సిపాలిటీగా ఏర్పడిన తరువాత నుంచి మున్సిపల్ కౌన్సిల్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు లేకుండానే పాలన సాగుతోంది. దీంతో ప్రజలకు నేరుగా సమస్యలు చెప్పుకునే అవకాశం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు**

**మణుగూరుకు మినహాయింపా?**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయి. మణుగూరుకు సమీపంలోని భద్రాచలంలో కూడా ఏళ్ల తరబడి కోర్టు కేసుల కారణంగా పంచాయతీ ఎన్నికలు నిలిచిపోయాయి. అయితే ఇటీవల కోర్టు కేసుల నుంచి బయటపడి, దాదాపు 20 సంవత్సరాల తరువాత అక్కడ ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో“భద్రాచలానికి సాధ్యమైన ఎన్నికలు మణుగూరుకు ఎందుకు జరగడం లేదు?”

**అన్న ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది.**

**హైకోర్టు కేసులు స్పష్టత లేని పాలన**

మణుగూరు మున్సిపాలిటీ ఏర్పాటుపై కొంతమంది హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. మణుగూరు షెడ్యూల్డ్ ఏరియా పరిధిలోకి వస్తుందని, అందువల్ల మున్సిపాలిటీ చట్టం వర్తించదని వారు వాదించారు.ఈ కేసుల కారణంగా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోక పోవడంతో, మున్సిపాలిటీని రద్దు చేయలేదు పంచాయతీగా కూడా మార్చలేదుఎన్నికలు మాత్రం నిర్వహించలేదు దీంతో మణుగూరు పట్టణం మధ్యలోనే నిలిచిపోయిన పరిపాలనా వ్యవస్థగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**1/70 యాక్ట్‌పై గందరగోళం**

షెడ్యూల్డ్ ఏరియాల్లో వర్తించే 1/70 యాక్ట్ కారణంగా మణుగూరులో పాలనా స్పష్టత లేకుండా పోయిందని తెలుస్తోంది. ఒకవైపు మున్సిపాలిటీగా కొనసాగిస్తుండగా, మరోవైపు షెడ్యూల్డ్ ఏరియా నిబంధనలు వర్తిస్తాయా లేదా అన్నదానిపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన లేకపోవడం సమస్యను మరింత క్లిష్టంగా మారుస్తోంది.ఆస్తుల సమస్యలు, రికార్డుల గందరగోళంఎన్నికలు లేకపోవడం వల్ల పట్టణంలో అనేక సమస్యలు పేరుకుపోయాయి. ఇళ్ల నెంబర్లు మారకపోవడం, ఆస్తుల రికార్డులు అప్డేట్ కాకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. చనిపోయిన వ్యక్తుల పేర్ల మీదే ఇప్పటికీ ఇళ్ల రికార్డులు ఉండటంతో, వారసులకు




హక్కులు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఎన్నికైన పాలక మండలి లేకపోవడంతో బాధ్యత తీసుకునే ప్రజా ప్రతినిధులు లేరు. అధికారులు ఉన్నా జవాబుదారీ కనిపించడం లేదు” అని పలువురు పేర్కొన్నారు.

**ప్రజల ప్రశ్నలు**

మణుగూరు ప్రజలు పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. మేము పన్నులు కడుతున్నాం కదా? మాకు ఓటు హక్కు ఉన్నా పాలన హక్కు ఎందుకు లేదు?

**ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా?**

ఈ ప్రశ్నలకు ఇప్పటి వరకు ప్రభుత్వం గానీ, అధికారులు గానీ స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని వారు ఆరోపిస్తున్నారు.

**ఎన్నికలు లేకపోతే అభివృద్ధి ఎలా?**

ఎన్నికలు లేకపోవడం వల్ల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత లేకుండా పోతుందని, నిధులపై ప్రజల నియంత్రణ ఉండదని, అవినీతిని ప్రశ్నించే అవకాశం కూడా ఉండదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇది కేవలం పరిపాలనా లోపం కాదని, ప్రజాస్వామ్యంపై ప్రభావం చూపుతున్న అంశమని వారు అంటున్నారు.

**తక్షణ పరిష్కారం కోరుతున్న ప్రజలు**

మణుగూరు ప్రజలు అధికారం కాదు, హక్కు మాత్రమే కోరుతున్నారు. కోర్టు కేసులు త్వరగా పరిష్కరించి, మణుగూరును మున్సిపాలిటీగా కొనసాగిస్తే వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, లేదంటే పంచాయతీగా మార్చి ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మార్పు మనతోనే మొదలు..

# మన ఓటు పుట్టపాగ రాముడు అన్న కే

### పార్టీ జెండాలు కాదు..

### వార్డ్ అభివృద్ధి ముఖ్యం!

### అర్ధరాత్రి పిలిచినా

### అందుబాటులో ఉండే గుణం!

### 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి

### పుట్టపాగ రాముడు

**కొల్లాపూర్ నియోజక వర్గం నీలగిరి వార్త**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పదో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి పుట్టపాగ రాముడు విస్తృత ప్రచారం కార్యకర్తల మధ్య నిర్వహించారు. ప్రతి మహిళ ప్రతి ఒక్క యువకులు ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్న తీరు చూస్తే వర్ణాతితం ఎంతో సంతోషము అత్యధిక ఓట్లతో గెలుపు వాతావరణం లో కన్పిస్తుంది. నిరంతరం ప్రజల మధ్యే ఉండే వ్యక్తి. యువతకు స్ఫూర్తినిచ్చే క్రమశిక్షణ. వార్డ్ సమస్యలపై స్పష్టమైన విజన్. పార్టీ రాజకీయాలకు అతీతమైన అభివృద్ధి. 10వ వార్డ్ ఉన్న ప్రతి ఒకరిని కుటుంబ సభ్యులు లాగా కలుపుకుపోయే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తితో, ధైర్యంతో ఉండే మనస్తత్వం, 10వ వార్డ్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అలాగే 10వ వార్డ్ అభివృద్ధి చేయాలని సంకల్పంతో, పుట్టిన గల్లి నన్ను 10వ వార్డ్ అభ్యర్థి పుట్టపాగ రాముడు గారిని ప్రజలు ప్రతి ఒక్కరు గడప గడప నన్ను గుర్తుపడతారని, కష్టపడే వ్యక్తి అని, నమ్మకంతో 10వ వార్డ్ ప్రజలు మన గల్లీ బిడ్డని గెలిపిద్దాం - 10వ వార్డ్ అభివృద్ధి చేసుకుందాం గెలిపించుకుందాం! నినాదంతో ముందుకు వెళుతున్న 10వ వార్డు మహిళలు ప్రజలు యువకులు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుట్టపాగ రాముడు, వార్డు ఇన్చార్జి కాటం జంబులయ్య, మాజీ ఎంపీటీసీ





శంకర్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**వెలుగు ఫిబ్రవరి08 నీలగిరి వార్త**

జగిత్యాల జిల్లా వెల్గటూరు మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ కట్ట రాజరాజేశ్వర స్వామి దేవాలయ మహాశివరాత్రి ఉత్సవాల గోడ పత్రికను (పోస్టర్) ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసులు మరియు గ్రామ ప్రముఖులు కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాల వివరాలను వెల్లడించారు:ప్రధాన కార్యక్రమాలు:ఫిబ్రవరి 15 (ఆదివారం)మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం7:15 గంటల నుండి శ్రీ స్వామి వారికి అభిషేక మహోత్సవాలు నిర్వహించబడతాయి.ఫిబ్రవరి16 (సోమవారం): ఉదయం10:35 గంటల నుండి భారీ ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించనున్నారు. పోటీల అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయబడుతుంది.ఎడ్లబండ్ల పోటీలలోపోటీలో గెలుపొందిన విజేతలకు ఈ క్రింది విధంగా బహుమతులు అందజేస్తారు.ప్రథమ బహుమతి పావు తులం బంగారం,ద్వితీయ బహుమతి పది తులాల వెండి,తృతీయ బహుమతిఎనిమిది తులాల వెండి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నారు. బ్రహ్మశ్రీ అహోబిలం దీపక్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు.ఈ ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిళ్ళకురి తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఉప సర్పంచులు గంధ్ర ప్రతాప్ రావు, అల్లం శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జగదీష్ మరియు నక్క సురేష్, సుద్దాల సురేష్, అల్లం తిరుపతి, భూషణవెని అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.




# అవకాశం ఇవ్వండి...

# నాయకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా

### మీ కొడుకుగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

### 10 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బోరెల్లి మహేష్

**కొల్లాపూర్ నియోజక వర్గం నీలగిరి వార్త**

కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల పురస్కరించుకొని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి బోరెల్లి మహేష్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను కోరారు. రెండేళ్ల కాలంలోనే పట్టణంలో చాలా అభివృద్ధి జరిగిందని సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. పేదలు మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేసి ప్రతి వ్యక్తికి ఆరు కేజీల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. అలాగే రెండు వందల యూనిట్లు లోపు వినియోగించే పేద బలహీన కుటుంబాలకు ఉచిత విద్యుత్ సరఫరా అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అలాగే 10వ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని ఈ ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపెడతానని స్పష్టం చేశారు. 10వ వార్డ్ అభ్యర్థిగా చేతి గుర్తుకు ఓటు వేస్తే వార్డు ప్రజలకు జీవితాంతం సేవ చేసే రుణం తీర్చుకుంటానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు అభ్యర్థి బోరెల్లి మహేష్, బోరెల్లి సంగెం సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఆదివారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈనెల 11 వ తారీకు నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ నియమించాలని, 29 శాతం ఐర్ ని ప్రకటించాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, లీవ్ ఎన్ క్యాష్మెంట్ చెల్లించాలని, ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన 30 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఎ లను విడుదల చేయాలని, హెల్త్ కార్డుల మెడికల్ బిల్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాల యుటిఎఫ్ ఉద్యోగులు కోరటం జరిగింది అని తెలిపారు. వీటిపై స్పందించిన శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు ఈ విషయాన్ని శాసనసభలో చర్చిస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, ఈ సమస్యలు పరిష్కారం చేయుటకు కృషి చేస్తానని



సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని , దాయన రామకృష్ణ , యుటిఎఫ్ తూర్పు గోదావరి జిల్లా కోశాధికారి పిల్లి శ్రీనివాసమూర్తి,జిల్లా కార్యదర్శి శ్రీనివాసన్,కొవ్వూరు ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్,తాళ్లపూడి అధ్యక్షులు బి శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు ఆర్థిక సాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ని వివిధ సమస్యలతో బాధ పడుతున్న యండపల్లి చంద్రశేఖర్ , ఆకుల పోసిరావు అనే ఇద్దరు కి పెద్దేవం గ్రామ జనసేన గ్రామ కమిటీ తరుపున కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ టీవీ రామారావు చేతులు మీదుగా ఆర్థిక సహాయం చేయండి జరిగింది. నియోజవర్గ ఇన్చార్జ్ రామారావు వారికి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలి అన్న జనసేన పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నామన చిన్న బూరయ్య , కల్లూరి సుబ్రమణ్యం ఎంపీటీసీ వీరహరిబాబు , గంటా శ్రీను ముప్పనపల్లి వీరబాబు, సాయన సుబ్బారావు, పెద్దేవం జనసైనికులు,నాయకులు, కార్యకర్తలు, వీరమహిలు , పాల్గొన్నారు.



# తోట త్రిమూర్తులని పరామర్శించిన తోటరామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు తోట త్రిమూర్తులు అన్నయ్య తోట సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు . కొవ్వూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రామకృష్ణ ఆదివారం తోట త్రిమూర్తులు నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, తాళ్లపూడి మండలం ఎగ్జిక్యూటివ్ మెంబర్ చముకూరి సత్యనారాయణ, రామాయణపు త్రిమూర్తులు , కేశవరపు అది శేషు నివాళ్లు అర్పించిన వారిలో ఉన్నారు.



# పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ప్రజలతో మమేకమై గ్రామాలలో శాంతి భద్రతలను మెరుగుపరచడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టిందని ఎస్సై టీ.రామకృష్ణ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్పి డి.దేవకుమార్, కొవ్వురు రూరల్ సిఐ కే.విజయబాబు పర్యవేక్షణలో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టిన్నట్లు తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ తెలిపారు. ప్రజలకు మరింత చేరువుగా ఉంటూ ప్రజల సమస్యలు తెలుసు కోవడానికి అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై పని చేయటానికి పల్లె నిద్ర కార్యక్రమం వినియోగ మవుతుందన్నారు. మండలం లోని పెద్దేవం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో గ్రామ ప్రజలతో మమేకమై ఊర్లో ఉన్న సమస్యలు గూర్చి చర్చించి అక్కడే బస చేయడం జరిగింది.



# టిడిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు రాజమహేంద్రవరం లో కందుల న్యూరో హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న తాళ్లపూడి మండల టీడీపీ నాయకులు నామన పరమేశ్వరరావు కుమారుడుని కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని తెలియజేశారు ఇటీవల ప్రమాద వశాత్తు తలకి గాయమై నామన లిఖిత్ ఆస్పత్రి లో వైద్య సేవలు పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు ఆస్పత్రికి వెళ్లారు. శాసనసభ్యులు తో పాటు టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, దాయన రామకృష్ణ, సూరపని చిన్ని, కొటారు వెంకట్రావు, కోడి శంకరం తదితరులు హాజరై వైద్య సేవలు గురించి ఆరా తీశారు.



# సిరిగిందలపాడులో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాజమండ్రి రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రీ వారి అధ్వర్యంలో రంపచోడవరం, సిరిగిందలపాడు లో ఆదివారం ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియచేసినారు. ఈ ప్రత్యేక వైద్య శిభిరం లో సుమారు 300 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తేలియచేసినారు ఈ వైద్య శిభిరం లో , ,డా"టి.వి.సుబ్బరావు , డాక్టర్ శ్రీనివాస్ రాయుడు , డాక్టర్ ఐ. రాజేశ్ ఖన్నా సుమారు 300 మందికి వైద్య సేవలు. అందించారు. ఈ వైద్య శిభిరం లో పాల్గొన్నరోగులకు 86 మందికి రక్తపరీక్షలు, 12 మందికి థైరాయిడ్ పరీ క్షలు , ఇద్దరికి ఇ.సి.జి లు,08, మందికి ఎక్స్ రే, లు , 12 గురికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపినారు. మరియు వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించి 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరము అయిన వారికి 30మందికి కళ్లజోళ్లు . 09 మందిని కంటి ఆపరేషన్లు నిమిత్తం వెమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి కి తరలించినారు. రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రామక్రిష్ణ మిషన్ సిబ్బంది , వైద్యసేవల సమన్వయ కర్త కానుమొను శ్రీనివాస్ ,. వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు వెంకట శివకృష్ణ,పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు పట్టణానికి చెందిన ఐదుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 2,10,832 /విలువగల చెక్కుల ను ఆదివారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సంధర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకర్ల నారాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని టిడిపి జిల్లా కార్యదర్శి మరపట్ల కళాధర్ చక్రవర్తి కూటమినాయకులు పాల్గొన్నారు.



# 15వ వార్డ్ చకిలేల అలివేణి నాగరాజు ను గెలిపించండి

## 9 వ వార్డ్ లో కిన్నెర కవిత సతీష్ ను గెలిపించండి

## బి ఆర్ ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు ఫిబ్రవరి 08 నీలగిరి వార్త**

తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో 15 వ వార్డ్ అభ్యర్థి గా చకిలేల అలివేణి నాగరాజు,9వ వార్డ్ అభ్యర్థి గా కిన్నెర కవిత సతీష్ లు బి ఆర్ఎస్ అభ్యర్థులు గా పోటీ చేస్తున్నారని వారి కార్ గుర్తుకు ఓటు వేయాలని బి ఆర్ ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్ ఓటర్ల ను కోరినారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు..వార్డ్ ప్రజల కు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తూ జవాబుదారి తనంగా పని చేస్తామని తెలిపినారు. గతంలో తొర్రూర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు రెండుసార్లు వార్డ్ మెంబర్గా చకిలేల .నాగరాజు అభివృద్ధి చేశాడని దానికి కారణం గరుగు బాయ్ డ్రైనేజీ కానీ పోయినసారి ఎన్నికలలో తొమ్మిదవ వార్డ్ నుంచి చకిలేల అలివేణి నాగరాజు అఖండ మెజారిటీతో గెలిచి వార్డు ఎంతో అభివృద్ధి చేశారని. తొమ్మిదో వార్డ్ 15వ వార్డు లో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ మరియు ఫిష్ మార్కెట్. కలదు. తొమ్మిదో వార్డ్ 15వ వార్డు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి పనిచేసే వ్యక్తులకు అందరికీ అందుబాటులో ఉండే చకిలేలా అలివేణి నాగరాజు, కిన్నెర కవిత సతీష్ ల ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వాసు విస్తృత ప్రచారం

**నీలగిరి వార్త చండూరు మండలం ఫిబ్రవరి 08**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న పుర ఎన్నికల నేపథ్యంలో రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుషిపాక వాసు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పుర పీఠం అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని పార్టీ శ్రేణులు,కార్యకర్తలకు ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటా వెళ్లి ఓటర్లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రచారంలో బుషిపాక వాసు మాట్లాడుతూ,చిన్న వయసులోనే తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన ఈ అవకాశాన్ని ప్రజల సేవకే అంకితం చేస్తానని చెప్పారు.వార్డులోని ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకి ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరిన వాసు,గెలుపు సాధిస్తే వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.